# అక్షర వెలుగు

TELTEL02057

www.aksharavelugu.com

తెలుగు దిన పత్రిక

గురు వారం 17.11.22 | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : పృధ్విరాజు. జి | సంపుటి - 01, సంచిక-115 | పేజీలు - 4 | వెల రూ. 5

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Karimnagar, Warangal, Mahaboobnagar, Kammam, Medak







# మహాప్రస్థానంలో ముగిసిన కృష్ణ ప్రస్థానం

## పోలీస్ గౌరవ వందనంతో అధికార లాంఛనాల మధ్య అంత్యక్రియలు





అశ్రునయనాలు.అశేష జనవాహిని మధ్య అంతిమ సంస్కారం


**హైదరాబాద్, నవంబరు 16 (అక్షర వెలుగు):** అశేష జనవాహిని..అశ్రునయనాల మధ్య సూపర్ స్టార్ కృష్ణ అంత్యక్రియలు ముగిసాయి. ఈ భూమితో బంధం తెంచుకున్న కృష్ణ తనవారందరికీ వీడ్కోలు చెప్పి దివికేగారు. జూబ్లీహిల్స్ మహాప్రస్థానంలో ప్రభుత్వ లాంఛనాల మధ్య సూపర్ స్టార్ కృష్ణ అంత్యక్రియలు ముగిశాయి. మూడురౌండ్లు గాల్లో కాల్పులు జరిపి పోలీసులు గౌరవవందనం సమర్పించారు. ఘట్టమనేని కుటుంబ సభ్యుల అశ్రు నివాళుల మధ్య కృష్ణ అంత్యక్రియలు పూర్తయ్యాయి. అంతకు ముందు నానక్ రామ్ గూడలోని పద్మాలయ స్టూడియో నుంచి మహాప్రస్థానం వరకు కృష్ణ అంతిమయాత్రను నిర్వహించారు. తమ అభిమాన నటుడిని కడసారి చూసేందుకు అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చారు. తెలంగాణతో

3వ

## పాలను డొనేట్ చేస్తున్న తల్లులను సత్కరించాలి

### పుట్టిన పిల్లలకు మిల్క్ బ్యాంక్ అవసరమన్న గవర్నర్





**హైదరాబాద్, నవంబరు 16 (అక్షర వెలుగు):** పాలను డొనేట్ చేస్తున్న తల్లులను సత్కరించాలని గవర్నర్ తమిళి సై సౌందరరాజన్ అన్నారు. కొండాపూర్ కిమ్స్ హాస్పటల్‌లో హ్యూమన్ మిల్క్ బ్యాంక్ ను ప్రారంభించిన గవర్నర్... ఈ నెల ఎన్నో ప్రోగ్రామ్స్ కు అటెండ్ అయ్యానని. కానీ తనకు ఈ ప్రోగ్రాం అత్యంత కనెక్ట్ అయిందని చెప్పారు. పుట్టిన పిల్లలకు మిల్క్ బ్యాంక్ చాలా అవసరమని తెలిపారు. గైనకాలజిస్ట్ గా మిల్క్ బ్యాంక్ అవసరం తనకు బాగా తెలుసన్న తమిళి సై.. ఒక కేసు తరహా జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఒక మహిళకు ట్విన్స్ పుట్టగా.. అందులో బేబీ బాయ్ వెయిట్ పెరుగుతుంటే... బేబీ గర్ల్ వెయిట్ మాత్రం తగ్గుతూ వచ్చిందని గవర్నర్ అన్నారు. ఈ విషయంపై తల్లిని అడిగితే... బ్రెస్ట్ మిల్క్ బాయ్ కి ఇస్తూ, ఆవు పాలు పాపకు పడుతుందని

3వ

## రోడ్డుపక్క పకోడీ అమ్మిన మమతా బెనర్జీ



**కోల్‌కతా, నవంబరు 16 (అక్షర వెలుగు):** పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ రోడ్డు పక్కనున్న టీ షాపులోకి వెళ్లి పకోడా అమ్మారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. బెల్పహారి నుండి ఝర్‌గ్రామ్‌కు తిరిగి వెళ్తున్న దీదీ.. అంధారియా గ్రామ సమీపంలో రోడ్డు పక్కన తన కాన్వాయ్‌ను ఆపి ఓ టీ స్టాల్ షాపు వద్దకు వెళ్లారు. అక్కడ ఆమె ఓనర్ గా మారి స్థానికులకు పకోడా అమ్మారు. సీఎం మమత సడన్ ఎంట్రీతో అక్కడ జనం గుమిగూడారు. మమతాబెనర్జీ చిరుతిళ్లను అమ్మడం ఇదేం మొదటిసారి కాదు. ఈ ఏడాది ప్రారంభంలో డార్జిలింగ్‌లోని ఒక చిన్న స్టాల్‌లో మమత మోమోలను తయారు చేస్తూ కనిపించారు.

## ఎమ్మెల్యేను నిలదీసిన గ్రామస్థులు

### అభివృద్ధి ఏదని అంటూ ప్రశ్నలు



**రంగారెడ్డి, నవంబరు 16 (అక్షర వెలుగు):** చేవెళ్ల టీఆర్ఎస్ ఎమ్మెల్యే కాలె యాదయ్యకు చేదు అనుభవం ఎదురైంది. తమ గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేను అల్లవాడ గ్రామస్తులు అడ్డుకున్నారు. గ్రామంలో ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదని, రోడ్లు కూడా బాగోలేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. శుభోదయం కార్యక్రమంలో భాగంగా ప్రజలను పలుకరించి కష్ట సుఖాలు తెలుసుకునేందుకు అల్లవాడ గ్రామానికి వెళ్లిన ఎమ్మెల్యే యాదయ్యను అభివృద్ధి పనులపై ప్రజలు నిలదీశారు. గ్రామంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదని, ఎమ్మెల్యే వెంటనే తమ ఊరి నుంచి వెళ్లిపోవాలంటూ నిరసన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు గుర్తు లేవా అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు.

## రెండో రోజు జి 20 సమ్మిట్

### వివిధ దేశాధినేతలతో మోడీ భేటీ

### మాంగ్రోవ్ ఫారెస్ట్‌లో మొక్కలు నాటిన ప్రధాని



**హైదరాబాద్, నవంబరు 16 (అక్షర వెలుగు):** ఇండోనేషియాలో చివరిరోజు జీ 20 సమ్మిట్ సరదాగా కొనసాగింది. మాంగ్రోవ్ ఫారెస్ట్‌లో వివిధ దేశాల అగ్రనేతలు సమావేశం అయ్యారు. మాంగ్రోవ్ అలయన్స్ ఫర్ క్లైమేట్ లో భారత్ చేరింది. ఈ నేపథ్యంలో ప్రధాని



## గుజరాత్‌లో బిజెపికి ఓటమి భయం

### ఆప్ అభ్యర్థి కిడ్నాప్ వెనక బిజెపి : సిసోడియా

**న్యూఢిల్లీ, నవంబరు 16 (అక్షర వెలుగు):**గుజరాత్‌లోని సూరత్ ఈస్ట్ నుంచి బరిలో ఉన్న ఆమ్

3వ

## సొంత ఎమ్మెల్యేలను కెసిఆర్ బ్లాక్‌మెయిల్

### రాజకీయలబ్ధికోసం కవిత పేరు వాడుకుంటున్నారు

### మీడియా సమావేశంలో మండిపడ్డ మాజీ ఎంపి బూర



**హైదరాబాద్, నవంబరు 16 (అక్షర వెలుగు):** సొంత ఎమ్మెల్యేలను సీఎం కేసీఆర్ బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని బీజేపీ నేత, మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ విమర్శించారు. వారి ఫోన్లను టాప్ చేస్తున్నతీరును పరోక్షంగానే ఆమోదించారని అన్నారన్నారు. బుధవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ రాజకీయాల కోసం కూతురు పేరు వాడుకోవడం ముఖ్యమంత్రికే చెల్లిందన్నారు. కవితను ఆహ్వానించడం కాదు.. టీఆర్ఎస్‌ను బీజేపీలో

3వ

## రూరల్ పోలీస్ స్టేషన్ ప్రారంభించిన హోంమంత్రి



**ఆసిఫాబాద్, నవంబరు 16 (అక్షర వెలుగు):** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడం కోసం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మహమూద్ అలీ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్‌లో పర్యటించారు. అందులో భాగంగా ముందుగా ఆయన కాగజ్‌నగర్ రూరల్ పోలీస్‌స్టేషన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా

3వ

## కార్పోరేటర్లు కాంట్రాక్టులపై దృష్టి మానాలి

### ప్రజల సమస్యలపై పోరాడితే మంచిది: బిజెపి

**హైదరాబాద్, నవంబరు 16 (అక్షర వెలుగు):** ఎమ్మెల్సీ కవితను బీజేపీలో చేరమన్నారని వస్తున్న వార్తలపై ఆ పార్టీ నాయకుడు రవి కుమార్ యాదవ్ తీవ్రంగా స్పందించారు.

3వ

## కృష్ణకు సిఎం జగన్ ఘన నివాళి

### బాలయ్యతదితరుల శ్రద్ధాంజలు





**హైదరాబాద్, నవంబరు 16 (అక్షర వెలుగు):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దివంగత కృష్ణకు ఘనంగా నివాళి అర్పించారు. పద్మాలయ స్టూడియోకు చేరుకున్న జగన్ సూపర్‌స్టార్ కృష్ణ పార్థివదేహానికి జగన్ నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. మహేశ్ బాబును ఆలింగనం చేసుకుని తండ్రి పోయిన దు:ఖంలో ఉన్న అతనిని ఓదార్చారు. కృష్ణ పార్థివ దేహానికి నందమూరి బాలకృష్ణ నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులతో కలిసి పద్మాలయా స్టూడియోకు చేరుకున్న ఆయన కృష్ణకు పుష్పాంజలి ఘటించారు. అనంతరం మహేష్ బాబుతో మాట్లాడి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా సూపర్ స్టార్

3వ

## నామినేషన్ దాఖలు చేసిన సిం భూపేంద్ర పటేల్

### హాజరైన హోంమంత్రి అమిత్ షా



**గాంధీనగర్, నవంబరు 16 (అక్షర వెలుగు):** త్వరలో గుజరాత్ రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్ నామినేషన్లు దాఖలు చేశారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమక్షంలో ఆయన నామినేషన్లు దాఖలు చేశారు. భూపేంద్ర పటేల్ అహ్మదాబాద్‌లోని

3వ

## ఈడి విచారణకు తలసాని సోదరులు

**హైదరాబాద్, నవంబరు 16 (అక్షర వెలుగు):** మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సోదరులు బుధవారం ఈడీ విచారణకు హాజరయ్యారు. తలసాని మహేష్, ధర్మేందర్ యాదవ్‌ను ఈడీ విచారిస్తోంది. క్యాసినో, హవాలా కేసులో ఆరోపణలపై ఇరువురిని ఈడీ ప్రశ్నిస్తోంది. మనీలాండరింగ్ వ్యవహారంపైనా విచారణ జరుగుతోంది. గడిచిన నాలుగేళ్ల ఆర్థిక లావాదేవీలపై ఈడీ విచారిస్తోంది.

జనం కోసం - మన అక్షరం
అక్షర వెలుగు
www.aksharavelugu.com
తెలుగు దిన పత్రిక

## సంపాదకీయం

# చిత్రరగంలో ట్రెండ్ సెట్టర్ కృష్ణ !

తెలుగు చలనచిత్ర సీమలో ఎందరో నటులు, సాంకేతిక నిపుణులు, దర్శకులు, నిర్మాతలు తమదైన ముద్ర వేశారు. వారంతా చిత్రరంగం అభివృద్ధికి దోహదపడ్డారు. చిత్రరంగం నుంచి కూడా పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు దక్కాయి. అనుబంధ రంగాల్లో ఎందరో ఉపాధి పొందుతున్నారు. ఇలా ఆనాటి నుంచినేటి వరకు చిత్రసీమ అంచెలంచెలుగా ఎదుగుతూ వస్తోంది. ఈ క్రమంలో తమిళనాట స్థిరపడ్డ చిత్రరంగాన్ని హైదరా బాద్‌కు రప్పించే ప్రయత్నంలో అనేకానేకమంది కృషి చేశారు. ఆనాటి సిఎం చెన్నారెడ్డి పట్టుబట్టి వారిని హైదరాబాద్ రప్పించే ప్రయత్నం చేశారు. వారు ఇళ్లు కట్టుకోవడానికి, స్టూడియోలు కట్టుకోవడానికి స్థలాలు ఇచ్చి ప్రోత్సహించారు. ఈ క్రమంలో చిత్రరంగంలో తనదైన ముద్ర వేసిన కృష్ణ కూడా హైదరా బాద్‌లో పద్మాలయా స్టూడియోస్ నిర్మాణం చేపట్టారు. అలాగే సినిమా రంగంలో ప్రత్యేకించి తనదైన ముద్రవేశారు. ఓ రకంగా చెప్పాలంటూ కృష్ణ సినిమా రంగంలో ట్రెండ్ సెట్టర్‌గా నిలిచారు. ఇలా ఓతరానికి చెందిన నటుడిగా కృష్ణ మరణం తెలుగు చిత్రరంగగానికి తీరని లోటు. ఇటీవల కృష్ణం రాజు కూడా మరణించారు. ఎన్టీఆర్,ఏఎన్నార్‌ల తరవాత కృష్ణ,శోభన్ బాబు, కృష్ణంరాజులు ఉండేవారు. వీరంత పోవడంతో ఇప్పుడు వారధిగా ఉన్న నటులు లేకుండా పోయారు. అంతే గాకుండా అందరివాడుగా పేరు తెచ్చుకున్నాడు. తొలి 70 ఎంఎం చిత్రం, తొలి జేమ్స్ బాండ్ చిత్రం, తొలి కౌబాయ్ చిత్రం, తొలి ఫుల్ స్కోప్ చిత్రం, తొలి ఈస్ట్ మాన్ కలర్, తొలి డీటీయస్ సినిమా.. ఇలా చెప్పుకుంటే పోతే కృష్ణ సినీప్రస్థానం లో ఎన్నో ప్రయోగాలు చేశారు. సాంకేతికతను అందిపుచ్చుకుని ఇండస్ట్రీలో నూతన ఒరవడికి ఆద్యుడిగా నిలిచిపోయారు. ఇవాళ ఈ ప్రయోగాలన్నీ కూడా చిత్రరంగంలో పెను మార్పులకు కారణం అయ్యాయి. ఎన్నెన్నో ప్రయోగాలకు తానే ముందు నిలిచిన కారణంగా మరెందరో కృష్ణను అనుకరించారు. అంతే గాకుండా ప్రత్యేకించి అభిమానులను సంపాదించుకున్నారు. ఇకపోతే కృష్ణలో మరో ప్రత్యేక గుణం ఉంది. సినిమా ప్రివ్యూ చూశాక అది ఆడుతుందో లేదో ఇట్టే చెప్పేశావారట. అందుకే మహేశ్ బాబు తన సినిమాల ఆడుతుందా లేదా అన్నది తండ్రి చెప్పాకనే విడుదల చేశారని అంటుంటారు. కృష్ణకు సినిమా నాడి బాగా తెలుసు. ఏ సమయంలో ఏ సినిమా తీస్తే ఆడుతుందో కూడా తెలుసు. ఎంచుకున్న కథలను కాలనుగుణంగా విడుదల చేసేవారు. ఎంచుకున్న కథలు, సినిమాల నిర్మాణంలో వేదం,ఎందరినో ఆదుకున్న మంచి మనసు కారణంగానే ఆయనొక సూపర్ స్టార్ కాగలిగారు. హీరో కృష్ణగా దాదాపు నాలుగు దశాబ్దాలు వెండితెరను ఏలినప్పటికీ ఎవరికీ ఎలాంటి పోటీ కాలేదు. తనకుతానే పోటీ అన్న విధంగా చిత్రరంగంలో ఎదిగారు. అలా కృష్ణ తెలుగు సినీ పరిశ్రమకు స్ఫూర్తిదాయక సేవలు అందించారనే చెప్పాలి. ప్రపంచ చలనచిత్ర రంగం లోనే తెలుగు పరిశ్రమకు ఖ్యాతి తెచ్చిన నటుడిగా కృష్ణ ముందు వరసలో నిలిచారు. సూపర్‌స్టార్‌గా అభిమానుల గుండెల్లో చెరగని ముద్రవేసిన ఆయన సినీ ప్రస్థానం సాహసమే ఊపిరిగా.. ధైర్యమే ఆయుధంగా సాగింది. పౌరాణికం, సాంఘికం, జానపదం, జేమ్స్‌బాండ్ చిత్రాల్లోనే కాదు చారిత్రక నేపథ్య కలిగిన చిత్రాలను సైతం తెరకెక్కిం చారు. వెండితెరపై కృష్ణ సృష్టించిన సంచలనాలకు కొదవలేదు. చాలా తక్కువ సమయంలో ఎక్కువ సినిమాలు చేయడం కూడా కృష్ణకే చెల్లింది. అలా ఏడాదికి పదికి పైగా సినిమాలు చేసేవారు. ఒక ఏడాది 17 సినిమాల్లో నటించారు. 9 ఏళ్లలో అన్ని పాత్రలు కలుపుకుని 100 సినిమాలు చేశారు. వందవ సినిమాగా వచ్చిన 'అల్లూరి సీతారామరాజు' చలనచిత్రరంగంలో ఓ ప్రభంజనం సృష్టించింది. అప్పటివరకు కృష్ణ నటించిన చిత్రాలన్నీ ఒక ఎత్తయితే,ఈ సినిమా ఒక్కటీ మరో ఎత్తు. సంభాషణలు పలికే తీరు,హావభావాలు ప్రదర్శించే విధానం, ఆహార్యం వంటి విషయాల్లో ఆయన తీసుకున్న ప్రత్యేక శ్రద్ధ అశేష అభిమానులకు దగ్గర చేసింది. ఈ సినిమా 17 కేంద్రాల్లో శతదినోత్సవంతో భారీ విజయాన్ని నమోదు చేసింది.ఈ చిత్రంలో మహారథి సంభాషణలు అప్పట్లో నిత్యం జనం నోళ్లలో నానేవి. దేశ చలన చిత్రరంగం లో అప్పటివరకు కౌబాయ్ చిత్రాలు రాలేదు. 'మోసగాళ్లకు మోసగాళ్లు'తో ఆ లోటును తీర్చేశారు కృష్ణ. అప్పట్లోనే ఈ చిత్రం పాన్ ఇండియా చిత్రంగా పలు భాషల్లో విడుదలైంది. ఇంగ్లీషులో సంచలనం సృష్టించిన మెకానస్ గోల్డ్ చిత్రం స్ఫూర్తితో దీనిని తెరకెక్కించిన తీరు ఇప్పటికీ వండరే. అప్పుడే ఈస్ట్‌మన్ కలర్‌లో దీనిని నిర్మించిన ఘనత కృష్ణకు మాత్రమే దక్కింది.ఇకపోతే గూఢచారి సినిమాలను కూడా తెలుగుసీమకు పరిచయం చేశారు. క్రైమ్ అండ్ థ్రిల్లర్ జోన్ సినిమాలకు కేరాఫ్ అడ్రస్‌గా కృష్ణ సినిమాలు నిలిచేవి. అప్పటివరకు సాగుతున్న ఒరవడిని అధిగమించి తన సినిమాల్లో వైవిధ్యం చూపించేందుకు ఎంతటి సాహసమైనా చేసేవారు. అలా 'కొల్లేటి కాపురం' సినిమాతో తెలుగు తెరకు ఆర్.ఓ సాంకేతికతనకు పరిచయం చేశారు. 'గూడుపుఠాణి' చిత్రాన్ని మొదటి ఆర్ దబ్ల్యు కలర్‌తో తీశారు. తొలి తెలుగు ఫ్యూజీ కలర్ చిత్రం 'భలే దొంగలు'. తొలి 70 ఎంఎం సినిమా 'సింహాసనం'. స్టీరియోఫోనిక్ 6 ట్రాక్ సాంకేతికతతో సౌండ్ టెక్నాలజీ వాడిన తొలి సినిమా ఇది. తొలి ఫుల్‌స్కోప్ చిత్రం 'అల్లూరి సీతారామరాజు'. కృష్ణ నటించిన మల్టీస్టారర్ రికార్డును ఇంతవరకు ఎవరూ అందుకోలేకపోయారు. తన తరం నటులతో మొదలైన ఆయన మల్టీస్టారర్ ప్రస్థానం తన తరువాతి తరం నటులతో కూడా కొనసాగింది. 'మల్టీస్టారర్ మూవీ అంటే ఇలా ఉండాలి' అన్న మార్క్‌ను క్రియేట్ చేశారు. కెరీర్ మొత్తంలో 50 మల్టీస్టారర్స్ చేశారు. కృష్ణ తొలిసారి దర్శకత్వం వహించిన సినిమా 'సింహాసనం'. బాలీవుడ్ నుంచి సంగీత దర్శకుడు బప్పిలహరిని ఈ సినిమాతో తెలుగు తెరకు పరిచయం చేశారు. అప్పటివరకు ఉన్న నటులకు భిన్నంగా తండ్రీ కొడుకులు కలిసి నటించడంలో కూడా కొత్త ట్రెండ్ సెట్ చేశారు. పద్మాలయ స్టూడియోస్ ప్రొడక్షన్ కంపెనీ ద్వారా అనేక సినిమాలను నిర్మించారు. గ్రామీణ నేపథ్యం ఉన్న పాత్రల్లో ఒదిగిపోయేవారు. పంచెకట్టులో కృష్ణ చేసిన రైతు పాత్రలు ట్రెండ్‌సెట్‌గా నిలిచాయి. కుటుంబ బంధాలు, ఆత్మీయత, రక్తసంబంధాలు మేళవించిన సినిమాల్లో ఆయన నటించారు అనడం కంటే జీవించారు.ఇలా అనేకానేక వైవిధ్యమైన పాత్రలతో ముందుకు వచ్చారు కనుకనే కృష్ణకు అభిమానులు ఎక్కువ. నేలటిక్కెట్ కొనుక్కుని మరీ సినిమాలకు వెళ్లేవారు. కొతత్ ఒరవడి సృష్టించిన కృష్ణ చిత్రరంగంలో ఎప్పటికీ అజరామరుడే.

పృథ్వీరాజ్ గోసుకొండ
ఎడిటర్

# భారత్‌కు జి20 సారధ్య బాధ్యతలు

మోడీకి అందచేసిన ఇండోనేషియా అధ్యక్షుడు



**బాలి, నవంబరు 16 (అక్షర వెలుగు):**అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న జీ20 దేశాల కూటమికి ఇక భారత్ నేతృత్వం వహించనుంది. బుధవారం ఇండోనేషియాలోని బాలి నగరం వేదికగా ఇందుకు సంబంధించిన కీలక ఘట్టం చోటుచేసుకుంది. జీ20 సారధ్య బాధ్యతల బదలాయింపునకు సూచికగా ఇండోనేషియా అధ్యక్షుడు జోకో విడోడో కర్ర సుత్తెను ప్రధాని మోడీ చేతికి అందించి అభినందనలు తెలిపారు. జీ20 సారధ్య బాధ్యతలు భారత్‌కు దక్కడం ప్రతి భారతీయుడు గర్వించదగిన విషయమని ప్రధాని మోడీ పేర్కొన్నారు.

---

# రాష్ట్రంలో జాకీ పెట్టుబడులు

7వేల మందికి ఉపాధి దక్కుతుందంటూ కెటిఆర్ ట్వీట్



**హైదరాబాద్, నవంబరు 16 (అక్షర వెలుగు):** తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడుల ప్రవాహం కొనసాగుతూనే ఉంది. తాజాగా జాకీ గార్మెంట్ ఫ్యాక్టరీ కూడా తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతోంది. ఈ మేరకు జాకీ కంపెనీ ప్రతినిధులు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్‌తో సమావేశమయ్యారు. తెలంగాణలో పెట్టుబడులు పెడుతున్నట్లు కేటీఆర్‌కు వారు వివరించారు. సందర్భంగా కేటీఆర్ ట్వీట్ చేశారు. జనాల్లో పాపులారిటీ సంపాదించుకున్న ఇన్నర్ వేర్ బ్రాండ్ జాకీ ఇబ్రహీంపట్నం, ములుగులో గార్మెంట్ మ్యానుఫ్యాక్చరింగ్ ఫ్యాక్టరీలను ఏర్పాటు చేయబోతుందని కేటీఆర్ తెలిపారు. ఒక కోటి బట్టలను ఉత్పత్తి చేయడమే లక్ష్యంగా ఈ ఫ్యాక్టరీని నెలకొల్పనున్నారు. దీంతో 7 వేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఈ సందర్భంగా జాకీ కంపెనీని హృదయపూర్వకంగా స్వాగతిస్తూ, శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు కేటీఆర్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

---

# అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ నంబర్ వన్



## ప్రజల అవసరాలకు అనుగుణంగా పనులు: సబిత

**రంగారెడ్డి, నవంబరు 16 (అక్షర వెలుగు):** తెలంగాణ రాష్ట్రం వచ్చాక అభివృద్ధి, సంక్షేమం ఏ విధంగా జరుగుతుందో ప్రతి ఒక్కరూ గమనించాలని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లాలో పలు అభివృద్ధి పనుల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆమె.. ప్రజలకు ఏది అవసరమో అలాంటి పనులే చేయాలని సీఎం కేసీఆర్ సూచించారని అన్నారు. మహేశ్వరం మండలంలోని వుప్పుగడ్డతండ, మహేశ్వరం గ్రామాల్లో.. రూ. 7 కోట్ల 72లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం జరిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ అనితా రెడ్డిలు పాల్గొన్నారు. అక్కడి ప్రజలతో మాట్లాడి.. ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి వారికి వివరించారు. కేసీఆర్ సూచన మేరకు ప్రజలకు అవసరమైన అన్ని పనులను పూర్తి చేస్తున్నామని మంత్రి చెప్పారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఆమె తెలిపారు. ప్రపంచంలోనే ఎక్కడ లేని విధంగా దళిత బంధు పథకం ద్వారా ఒక్కో కుటుంబానికి.. 10 లక్షల రూపాయలు అందిచడం జరుగుతుందని మంత్రి సబిత పేర్కొన్నారు.

# 1571 కోట్లతో నిమ్స్ విస్తరణ

ప్రతిపాదనలకు అంగీకరిస్తూ జివో విడుదల



**హైదరాబాద్, నవంబరు 16 (అక్షర వెలుగు):** నిమ్స్ విస్తరణకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. నిమ్స్ విస్తరణ ప్రాజెక్టుకు పరిపాలన అనుమతులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. నిమ్స్ విస్తరణ కోసం రూ. 1,571 కోట్ల నిధులు కేటాయిస్తూ జీవో విడుదల చేసింది. నిమ్స్ విసతరణ ప్రాజెక్టు బాధ్యతను ప్రభుత్వం రోడ్లు భవనాల శాఖకు అప్పగించింది. ఈ మేరకు బిడ్లు ఆహ్వానించి వీలైనంత తొందరగా పనులు ప్రారంభించాలని ఆర్ అండ్ బీ శాకను ఆదేశించింది. పేషెంట్ల తాకిడి పెరుగుతుండటంతో నిమ్స్‌ను విస్తరించాలని కొన్నేళ్లుగా ప్రతిపాదనలు వస్తున్నాయి. ఆ ప్రతిపాదనలను పరిశీలించిన ప్రభుత్వం రూ. 1,571 కోట్ల నిధులతో నిమ్స్ విస్తరణకు ప్రభుత్వం అనుమతిస్తూ జీవో జారీ చేసింది. నిమ్స్ విస్తరణకు ప్రభుత్వం అనుమతులు జారీ చేయడంపై వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్ రావు సంతోషం వ్యక్తం చేశారు. ఆరోగ్య తెలంగాణలో భాగంగా మరో ముందడుగు పడిందంటూ ట్విట్టర్?లో ట్వీట్ చేశారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం ప్రజారోగ్యానికి, ఆరోగ్య సంరక్షణకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తుందని హరీశ్ రావు అభిప్రాయపడ్డారు.

---

# కలకలం రేపుతున్న టెక్కీ అదృశ్యం

**సంగారెడ్డి, నవంబరు 16 (అక్షర వెలుగు):** జిల్లాలోని అమీన్‌పూర్ కేఎస్‌ఆర్ కాలనీకి చెందిన సాయిపవన్ అనే సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అదృశ్యం కలకలం రేపుతోంది. ఆన్‌లైన్ ద్వారా రూ. 10 లక్షలు ఇన్వెస్ట్‌మెంట్ చేసి సాయిపవన్ నష్టపోయాడు. కుటుంబ సభ్యులకు విషయం తెలిసి మందలించడంతో ఎవ్వరికీ చెప్పకుండా ఇంటి నుంచి వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

---

# వికటించిన మధ్యాహ్న భోజనం

అస్వస్థతకు గురైన విద్యార్థులు

**కామారెడ్డి, నవంబరు 16 (అక్షర వెలుగు):** మాచారెడ్డి మండలం భవానీపేట జిల్లా పరిషత్ హైస్కూల్‌కు చెందిన 23 మంది విద్యార్థులు మధ్యాహ్న భోజనం తిని అస్వస్థతకు గురయ్యారు. కామారెడ్డిలోని జిల్లా హాస్పిటల్ లో వీరికి చికిత్స అందిస్తున్నారు. మంగళవారం స్కూల్‌లో మధ్యాహ్న భోజనం తిన్న తర్వాత 35 మంది విద్యార్థులకు వాంతులు, విరోచనాలు అయ్యాయి. టీచర్లు స్థానిక డాక్టర్లతో స్కూల్ లోనే చికిత్స చేయించారు. కొందరు వెంటనే కోగా 23 మందిని మెరుగైన చికిత్స కోసం కామారెడ్డి జిల్లా హాస్పిటల్‌కు తరలించారు. విద్యార్థుల పరిస్థితి నిలకడగా ఉందని డాక్టర్లు తెలిపారు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు ఆస్పత్రికి చేరుకుని టీచర్లు, అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మధ్యాహ్నం భోజనంలో కుళ్లిపోయిన, పాడైన పదార్థాలు వాడడం వల్లే విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని ఆరోపించారు. సర్కారీ స్కూళ్లలో చదువుకుంటున్న పేద విద్యార్థులంటే ఎవరికీ లెక్క లేకుండా పోయిందని.. టీచర్లు, అధికారుల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు న్నారని తల్లిదండ్రుల వాగ్వాదానికి దిగారు. దీంతో ఆస్పత్రిలో ఉద్రిక్తత ఏర్పడగా.. పోలీసులు.. ఆస్పత్రి సిబ్బంది సర్ది చెప్పారు.

# అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల తరవాత ఎన్నికలు



అధికార దుర్వినయోగంలో టిఆర్ఎస్, బిజెపిలో పోటీ

కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వ్యాఖ్య

**జగిత్యాల, నవంబరు 16 (అక్షర వెలుగు):** అసెంబ్లీ ఎన్నికలపై ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మార్చిలో బడ్జెట్ తర్వాత అసెంబ్లీ ఎన్నికలు ఉండొచ్చని అన్నారు. అధికార దుర్వినియోగంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోటీపడుతున్నాయని మండిపడ్డారు. ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించడం కేసీఆర్ చేతుల్లో లేదన్నారు. జనాభా దామాషా ప్రకారం ముస్లింలకు బడ్జెట్ కేటాయించే అధికారం మాత్రమే కేసీఆర్ కు ఉందని స్పష్టం చేశారు. జర్నలిస్టుల ఉసురు ముఖ్యమంత్రికి తగులుతుందని హెచ్చరించారు. అభివృద్ధి విషయంలో కాంగ్రెస్‌తో పోల్చుకునే నైతికత టీఆర్ఎస్ , బీజేపీలకు లేదని జీవన్ రెడ్డిఅన్నారు. అధికార దుర్వినియోగంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోటీ పడుతున్నాయని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ రూపకల్పన చేసిన ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చేందుకే నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. వ్యవసాయ పనిముట్లు, విత్తన సబ్సిడీలు నిలిపేసి కేవలం రైతుబంధు ఇస్తున్నారని మండిపడ్డారు. తన చేతుల్లోలేకపోయినా ముస్లింలకు రిజర్వేషన్లు కల్పిస్తామని కేసీఆర్ చెబుతున్నాడని, జనాభా దామాషా ప్రకారం వారికి బడ్జెట్ కేటాయించే అధికారం మాత్రమే ఆయనకు ఉందని అన్నారు. రాష్ట్రంలో కొత్తగా 8 మెడికల్ కాలేజీలు అందుబాటులోకి రావడంపై జీవన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. వైద్య కళాశాలలు ఏర్పాటు చేయడంతోనే సరిపెట్టుకోకుండా అవసరమైన పోస్టులు కూడా భర్తీ చేయాలని అన్నారు. గతంలో ఉన్న ఈఎన్‌టీ, డయాలసిస్, జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్ సేవలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం జిల్లాలో 5 డయాలసిస్ యూనిట్లు మాత్రమే ఉన్నాయన్న జీవన్ రెడ్డి.. ధర్మపురి, కోరుట్లలోనూ వాటిని ప్రారంభించాలని అన్నారు.

# బిజెపిలో చేరడం లేదన్న మర్రి

డిల్లీకి రావడంపై స్పందించిన కాంగ్రెస్ నేత



**న్యూఢిల్లీ, నవంబరు 16 (అక్షర వెలుగు):** బీజేపీలో చేరనున్నారంటూ వస్తున్న వార్తలపై మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి స్పందించారు. ఆ వార్తల్లో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేశారు. తాను ఢిల్లీకి వెళ్లడం కొత్త కాదని, మనవడి స్కూల్ ఫంక్షన్ లో పాల్గొనేందుకు ఇప్పుడు వచ్చినట్లు చెప్పారు. తానింకా రాజకీయాల్లో ఉన్నానని, రిటైర్ కాలేదని మర్రి శశిధర్ రెడ్డి స్పష్టం చేశారు. బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ ఆయన వెంట ఉన్నారన్న వార్తలపైనా ఆయన క్లారిటీ ఇచ్చారు. తాను వచ్చిన విమానంలో అన్ని పార్టీల నాయకులు ఉన్నారన్న ఆయన.. బీజేపీలో చేరేందుకే ఢిల్లీకి వచ్చానంటూ పుకార్లు పుట్టించడం సరికాదని హితవు పలికారు. మర్రి శశిధర్ రెడ్డి కాంగ్రెస్‌లో నెలకొన్న పరిస్థితులపై గత కొంతకాలంగా అసంతృప్తితో ఉన్నారు. ఈ ఏడాది ఆగస్టులో టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ మాణికం ఠాగూర్?పై ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలపై వారిద్దరూ హైకమాండ్?కు తప్పుడు సమాచారం ఇస్తున్నారని ఆరోపించారు. కోమటిరెడ్డి సోదురల విషయంలో రేవంత్ రెడ్డి వ్యవహారశైలిని ఆయన తప్పుబడ్డారు. ఒక దశలో పార్టీలో జరుగుతున్న పరిణామాలపై కలత చెందినట్లు ఆయన స్వయంగా వెల్లడించారు. ఈ క్రమంలో ఆయన ఢిల్లీకి వెళ్లడం చర్చనీయాంశంగా మారింది.

---

# టిఆర్ఎస్ ఆత్మరక్షణలో పడింది

వచ్చే ఎన్నికల్లో గెలవడం అనుమానమే

12మంది కాంగ్రెస్ ఎమెల్యేలను ఎలా చేర్చుకున్నారు

కాంగ్రెస్ నేత మల్లు రవి సూటి ప్రశ్న



**హైదరాబాద్, నవంబరు 16 (అక్షర వెలుగు):** ముఖ్యమంత్రి కేసీఆర్ అభద్రతా భావంతో మాట్లాడారని, భవిష్యత్‌లో అధికారంలోకి రావడం కల అన్నట్లు మాట్లాడారని టీపీసీసీ ఉపాధ్యక్షుడు మల్లు రవి అన్నారు. కెసిఆర్ మాటలను బట్టి టిఆర్ఎస్ పరిస్థితి దారుణంగా ఉందన్న విషయం అర్థం చేసుకోవచ్చన్నారు. బుధవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ కేసీఆర్ కుమార్తె కవితను బీజేపీ లోకి రావాలని అడుగుతున్నారని అనడం అందుకు నిదర్శనమన్నారు. గవర్నర్ ఫోన్ ట్యాపింగ్ జరిగిందని చెబితే నమ్మలేదని.. కానీ నిన్న సీఎం మాటలతో నిజమని అర్థమైందన్నారు. పార్టీ మారమని అడిగితే చెప్పుతో కొట్టాలని అంటున్న కేసీఆర్.. 12 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను ఎలా విలీనం చేసుకున్నారని ఆయన ప్రశ్నించారు. మరి కేసీఆర్‌ను దేంతో కొట్టాలన్నారు. ఎమ్మెల్యేలను భయపెట్టడానికే నిన్న సమావేశం పెట్టరా? అని మల్లు రవి ప్రశ్నించారు. ప్రగతి భవన్‌లోనే భద్రత అంటే.. సామాన్యుల పరిస్థితి ఎంటన్నారు. కరీంనగర్‌లో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌ను యువకులు చెప్పులతో కొట్టారన్నారు. రోడ్లు లేవని నిరసన తెలుపుతున్న వాళ్లపై కేసులు పెట్టారన్నారు. అచ్చంపేటలో ఎమ్మెల్యే వంద కోట్లు తీసుకుని అమ్ముడు పోయారని ఎవరో పోస్టర్లు వేస్తే పోలీసులు కాంగ్రెస్ వాళ్ళని అరెస్ట్ చేస్తున్నారని మల్లు రవి తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

---

# పటిష్ఠంగా తెలంగాణ పోలీస్ వ్యవస్థ

శాంతిభద్రతల పరిరక్షణలో ఆదర్శం

హోంమంత్రిమహమ్మూద్ అలీ, ఇంద్రకరణ్



**కుమ్రంభీం ఆసిఫాబాద్, నవంబరు 16 (అక్షర వెలుగు):** శాంతి భద్రతల పరిరక్షణలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని హోం శాఖ మంత్రి మహమూద్ అలీ, అటవీ, పర్యావరణశాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవడం ద్వారా సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ పోలీసులు కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం పెట్రోలింగ్ వ్యవస్థను పటిష్టపరచడంలో వేలాది పోలీస్ పోస్టులను భర్తీ చేశారని వివరించారు. బుధవారం కుమ్రం భీం- ఆసిఫాబాద్ జిల్లాలో రూ. 12.30 కోట్లతో అత్యాధునిక హంగులతో నిర్మించిన 7 నూతన పోలీస్‌స్టేషన్లను వారు ప్రారంభించారు. కాగజ్ నగర్ పర్యటనలో భాగంగా రూ. కోటి వ్యయంతో నిర్మించిన కాగజ్ నగర్ రూరల్ పోలీస్ స్టేషన్, రూ. 30 లక్షల వ్యయంతో నిర్మించిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయ భవనాలను ప్రారంభించారు.కాగజ్ నగర్ రూరల్ పోలీస్ట్ స్టేషన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వాంకిడి పోలీస్ స్టేషన్ , కౌటాల పోలీస్ స్టేషన్ ,పెంచికల్ పేట్ ,చింతలవానిపల్లి పోలీస్ స్టేషన్ల శిలఫకాలను ఆవిష్కరించి వర్చువల్ ద్వారా నూతన పోలీస్ స్టేషన్ భవనాలను ప్రారంభించారు.

## రూరల్ పోలీస్ స్టేషన్ ప్రారంభించిన హోంమంత్రి



(మొదటి పేజీ తరువాయి) డిప్యూటీ సీఎం వెంట మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా, డీజీపీ మహేందర్ రెడ్డి ఉన్నారు. వీరికి ఎస్పీఎం క్రీడా మైదానంలో ఎమ్మెల్యేలు కోనేరు కోనప్ప, ఆత్రం సక్కు, జెడ్పీ చైర్‌పర్సన్ కోవ లక్ష్మి, వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు, ఏఎంసీ చైర్మన్ కాసం శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ సద్దాం హుస్సేన్, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ ఘనస్వాగతం పలికారు.

# మహాప్రస్థానంలో ముగిసిన కృష్ణ ప్రస్థానం



(మొదటి పేజీ తరువాయి)పాటు.. ఏపీ జిల్లాల నుంచి ఫ్యాన్స్ భారీగా వచ్చారు. దీంతో నానక్ రామ్ గూడ, ఫిల్మ్ నగర్ ఏరియాల్లో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. కడసారిచూపు కోసం భారీగా అభిమానులు తరలివచ్చారు. పద్మాలయ స్టూడియోస్ నుంచి ఆయన పార్థివదేహాన్ని జూబ్లీహిల్స్ మహా ప్రస్థానానికి తీసుకువచ్చారు. కృష్ణకు వారి కుటుంబ ఆచారం ప్రకారం వైష్ణవ సంప్రదాయంలో నుదుటిన వైష్ణవ నామం పెట్టారు. ఇప్పటికే తెలుగు రాష్ట్రాలకు చెందిన సినీ, రాజకీయ రంగాలకు చెందిన ప్రముఖులంతా కృష్ణ పార్థివదేహానికి నివాళులర్పించిన సంగతి తెలిసిందే. తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కేసీఆర్, జగన్‌తో పాటు తెలంగాణ గవర్నర్ తమిళిసై కూడా కృష్ణ భౌతికకాయానికి అంజలి ఘటించారు. ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. పద్మాలయ స్టూడియోస్ నుంచి మధ్యాహ్నం 3 గంటలకు అంతిమయాత్ర మొదలవగా మహాప్రస్థానంలో కృష్ణ అంత్యక్రియలు జరిపారు. తెలుగు రాష్ట్రాల నుంచి ఘట్టమనేని అభిమానులు చివరిసారి తమ అభిమాన నటుడిని చూసేందుకు తరలివచ్చారు. పద్మాలయ స్టూడియోస్ నుంచి అంతిమయాత్రలో భారీ సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు. పద్మాలయ స్టూడియోస్ నుంచి అభిమానుల జన సంద్రంలో కృష్ణ గారి అంతిమయాత్ర జరిగింది. కేవలం కొద్దిమంది కుటుంబ సభ్యుల సమక్షంలోనే కృష్ణ గారి అంత్యక్రియలు జరిగాయి. తెలుగు సినిమా చరిత్రలో సూపర్ స్టార్ కృష్ణ తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్నారు. తొలి సినిమా నుంచి సాహసమే తన ఊపిరి అనేలా సినిమాలు సెలెక్ట్ చేసుకున్నారు. తెలుగు తెరకు సరికొత్త సాంకేతిక పరిచయం చేశారు కృష్ణ.స్టార్ హీరోగానే కాదు మంచి మనిషిగా కూడా కృష్ణ నిర్మాతలకు అండదండలు అందించారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని పంచుకుంటూ ఆ మంచి మనిషికి వీడ్కోలు పలికారు. నటుడు మురళీ మోహన్ పాడె మోయడమే గాకుండా అంతిమాయాత్ర వెంట నడిచారు.

## పాలను డొనేట్ చేస్తున్న తల్లులను సత్కరించాలి



(మొదటి పేజీ తరువాయి) చెప్పడం తనకు చాలా బాధేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లి పాలు అందరి పిల్లలకూ అందాలని గవర్నర్ తమిళి సై చెప్పారు. ఒక తల్లి 16 లీటర్స్ మిల్క్ ను డొనేట్ చేయడం నిజంగా గర్వించదగ్గ విషయమని కొనియాడారు. బ్లడ్ ను డొనేట్ చేయడానికి కూడా ఆలోచిస్తున్న ఈ రోజుల్లో.. మిల్క్ ను డొనేట్ చేస్తున్న తల్లులను సత్కరించాలని సూచించారు. తల్లిపాలు ఉత్తమమైన పాలని, బలమైన పాలని, ఇమ్యూనిటీని పెంచే పాలని.. గవర్నర్ తెలుగులో చెప్పడం అందర్నీ ఆకట్టుకుంది.

## గుజరాత్‌లో బిజెపికి ఓటమి భయం

(మొదటి పేజీ తరువాయి) ఆద్మీ పార్టీ అభ్యర్థి కంచన్ జరీవాలా మంగళవారం నుంచి హఠాత్తుగా కనిపించకుండా పోయారు. అతని అదృశ్యం వెనుక బీజేపీ హస్తం ఉందని ఢిల్లీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియా ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోతామనే భయం బీజేపీలో ఉందని, అందుకే తమ పార్టీ అభ్యర్థిని కిడ్నాప్ చేసిందని అన్నారు. కంచన్ జరీవాలాతో పాటు అతని కుటుంబం కూడా కనిపించడం లేదని చెప్పారు. నామినేషన్ పరిశీలన ముగించుకుని పార్టీ కార్యాలయానికి తిరిగి వెళుతుండగా బీజేపీకి చెందిన కొందరు నేతలు కంచన్ జరీవాలను ఎత్తుకెళ్లారని ఆరోపించారు. 'ఇది కేవలం అభ్యర్థినే కాదు.. ప్రజాస్వామ్యాన్ని అపహరించడమే' అని సిసోడియా అన్నారు. ఈ ఘటనపై పలువురు ఆప్ నేతలు కూడా స్పందిస్తున్నారు.'కంచన్ జరీవాలా అతని కుటుంబ సభ్యులు నిన్నటి నుంచి అదృశ్యమయ్యారు. మొదట అతని నామినేషన్ తిరస్కరించడానికి బీజేపీ ప్రయత్నించింది. కానీ, నామినేషన్ ఆమోదించబడింది. తరువాత నామినేషన్ ను ఉపసంహరించుకోవాలని బీజేపీ.. కంచన్ జరీవాలపై ఒత్తిడి చేసింది. అయితే ఆయన్ను కిడ్నాప్ చేశారా..? ' అని కేజ్రీవాల్ ట్వీట్ చేశారు. ఆప్‌కి చెందిన మరో నేత రాఘవ్ చద్దా కూడా ట్వీట్ చేశారు. అయితే ఆప్ ఆరోపణలపై బీజేపీ ఇప్పటి వరకు స్పందించలేదు.

## నామినేషన్ దాఖలు చేసిన సిం భూపేంద్ర పటేల్



(మొదటి పేజీ తరువాయి) ఘట్లోడియా నియోజకవర్గం నుంచి బరిలో ఉన్నారు. గుజరాత్ లో మళ్లీ బీజేపీ అధికారంలోకి వస్తే పటేలే ముఖ్యమంత్రిగా కొనసాగుతారని అమిత్ షా ఇప్పటికే స్పష్టం చేశారు. రాష్ట్రంలో బీజేపీ వరుసగా ఏడోసారి అధికారం కోసం ప్రయత్నిస్తుండగా, బీజేపీని ఈ సారి అయిన గద్దెదించాలని కాంగ్రెస్, ఆప్ ప్రయత్నాలు చేస్తున్నాయి. 182 మంది సభ్యులున్న గుజరాత్ అసెంబ్లీకి డిసెంబర్ 1, 5 తేదీల్లో రెండు దశల్లో ఎన్నికలు జరగనుండగా.. డిసెంబర్ 8న ఓట్ల లెక్కింపు జరగనుంది. గుజరాత్ ఎన్నికలకు 167 మంది అభ్యర్థుల జాబితాను ఇప్పటికే బీజేపీ విడుదల చేసింది.

# రెండో రోజు జి 20 సమ్మిట్



(మొదటి పేజీ తరువాయి) మోడీ, మాంగ్రోవ్ ఫారెస్ట్ ను సందర్శించారు. అనంతరం మోడీతో పాటు ఇతర దేశాల నేతలు మొక్కలు నాటారు. పర్యావరణం, హెల్త్ అంశాలపై చర్చించారు. ఇండోనేషియా ప్రధాని విడోడో, స్పెయిన్ ప్రధాని పెడ్రో, ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్ తో పాటు సింగపూర్ ప్రధాని లీ సీన్ లూంగ్ తో మోడీ సమావేశం అయ్యారు. పలు అంశాలపై ద్వైపాక్షిక చర్చలు జరుపనున్నారు. మరోవైపు తొలిరోజు జరిగిన సదస్సులో వివిధ దేశాధినేతలతో మోడీ సమావేశమయ్యారు. దౌత్య సంబంధాలు, అభివృద్ధి సహా వివిధ అంశాలపై ప్రధాని చర్చించారు. గాల్వాన్ ఘటన తర్వాత ఫస్ట్ టైం జీ20 సమ్మిట్ లో మోడీ, చైనా అధ్యక్షుడు జిన్ పింగ్ సమావేశమయ్యారు. అంతే కాకుండా అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ తో మోడీ భేటీ అయ్యారు. రెండు దేశాల వ్యూహాత్మక బంధంపై ఇద్దరు సమీక్ష నిర్వహించారు. సాంకేతికత సహా వివిధ కీలకరంగాలపై సమీక్ష జరిపారు. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న పరిణామాలతో పాటు రష్యా, ఉక్రెయిన్ యుద్ధంపై భేటీలో చర్చించారు. అలాగే జీ20 సదస్సులో బ్రిటన్ కొత్త ప్రధాని రిషి సునాక్ ను మోడీ కలిశారు. సమావేశాల్లో భాగంగా మోడీ, రిషి సునాక్ కొద్దిసేపు మాట్లాడుకున్నారు. భారత్ అత్యంత వేగంగా వృద్ధి చెందుతుందని ప్రధాని మోడీ అన్నారు. భారత్ ప్రతిభకు ప్రపంచంలో ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ప్రపంచంలోని అతిపెద్ద కంపెనీలకు భారత సంతతి వ్యక్తులే సీఈవోలుగా ఉన్నారని తెలిపారు. భారత్, ఇండోనేషియా మధ్య బలమైన సంబంధాలున్నాయన్నారు. ప్రపంచ శాంతి కోసం అందరు కలిసి కృషి చేయాలని మోడీ పిలుపునిచ్చారు. మరోవైపు ఇవాళ జీ 20 ముగింపు సభలో జీ 20 అధ్యక్ష బాధ్యతలు భారత్ కు అప్పగించనుంది ఇండోనేషియా. డిసెంబర్ నుంచి జీ 20 సమ్మిట్ భారత్ నేతృత్వంలో జరుగనుంది.

## కార్పోరేటర్లు కాంట్రాక్టులపై దృష్టి మానాలి

(మొదటి పేజీ తరువాయి) 'మీ దగ్గర చెల్లని రూపాయి మా దగ్గర ఎలా చెల్లుతుంది' అని ప్రశ్నించారు. ఇకనైనా ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు తమ రియల్ ఎస్టేట్ వ్యాపారాలు మానేసి అభివృద్ధి పనులపై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కూకట్ పల్లి డివిజన్ పరిధిలో పలు కాలనీల్లో బస్తీబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానికంగా ఉన్న ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. హనుమాన్ నగర్ లో ఎక్కువ దొంగతనాలు జరుగుతున్నాయని స్థానికులు రవి కుమార్ యాదవ్ కు చెప్పారు. తమ కాలనీలో సీసీ కెమెరాలు లేవని వాపోయారు. వెంటనే వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, పరిష్కరిస్తామని రవి కుమార్ హామీ ఇచ్చారు. బస్తీ బాట కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో సీఎం కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీతో ఇకపై యుద్ధమేనని అన్నారు. తమకు రానున్న 10 నెలలు చాలా కీలకమని, పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కష్టపడాలని సూచించారు. దాదాపు 2 గంటల పాటు వివిధ అంశాలపై చర్చించారు. తాజా రాజకీయ పరిణామాలు, మునుగోడు ఉప ఎన్నిక ఫలితంపై చర్చించారు. రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రజా ప్రతినిధులకు దిశానిర్దేశర చేశారు. ఫాం హౌస్ ఇష్యూతో సంబంధమున్న నలుగురు ఎమ్మెల్యేలను కేసీఆర్ ప్రశంసలతో ముంచెత్తినట్లు తెలుస్తోంది. ఐటీ, ఈడీ, సీబీఐ దాడులకు భయపడాల్సిన అవసరంలేదని తేల్చి చెప్పారు.

# సొంత ఎమ్మెల్యేలను కెసిఆర్ బ్లాక్‌మెయిల్



(మొదటి పేజీ తరువాయి) విలీనం చేస్తామన్నా ఒప్పుకోమన్నారు. ఫామ్‌హౌస్ ఘటనపై సీబీఐ లేదా హైకోర్టు జడ్జితోనే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. నలుగురు ఎమ్మెల్యేలను ఎందుకు నిర్బంధించారో సీఎం కేసీఆర్ చెప్పాలన్నారు. నిజామాబాద్‌లో కవిత ఓటమి వెనుక టీఆర్ఎస్ అధిష్టానం ఉందనే ఆరోపణలు ఉన్నాయని నర్సయ్యగౌడ్ అన్నారు. మరో పవర్ సెంటర్ కాకూడదన్న కారణంతోనే కవితను ఓడించారన్నారు. తొంభై శాతం టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వచ్చే ఎన్నికల్లో మళ్ళీ గెలవరని ఆయన జోస్యం చెప్పారు. సిట్ విషయంలో బీజేపీ ఆరోపణలే నిజమయ్యాయన్నారు. కేసీఆర్ హయాంలో బీసీలు అణిచివేతను ఎదుర్కొంటున్నారని, బీసీల ఆర్థిక అణిచివేతకు ముఖ్యమంత్రే కంకణం కట్టుకున్నారని ఆరోపించారు. బీసీ ఫెడరేషన్స్‌కు ఎనిదేళ్లల్లో కేవలం రూ. 230 కోట్లు కేటాయించడం దారుణమన్నారు. బీసీ ఫెడరేషన్స్‌కు చట్టబద్ధత కల్పించకుంటే.. ఉద్యమం తప్పదని బూర నర్సయ్య గౌడ్ అన్నారు.

## కెటిఆర్‌తో జర్మన్ కాన్సుల్ జనరల్ భేటీ



**హైదరాబాద్, నవంబరు 16 (అక్షర వెలుగు):** చెన్నైలో ఉన్న జర్మనీ కాన్సులేట్‌లోని కౌన్సుల్ జనరల్ మైఖేల్ కుచ్లర్ బుధవారం హైదరాబాద్‌లో పర్యటించారు. తెలంగాణ ఐటీశాఖ మంత్రి కేటీఆర్‌తో ఆమె భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ఆ ఇద్దరూ చర్చించుకున్నారు. హైదరాబాద్‌కు తొలి సారి విజిట్ చేసిన కౌన్సుల్ జనరల్ మైఖేల్ కుచ్లర్‌కు మంత్రి కేటీఆర్ స్వాగతం పలికారు. తెలంగాణ, జర్మనీ మధ్య ప్రాధాన్యత రంగాల సహకారం గురించి ఇద్దరూ చర్చించుకున్నట్లు మంత్రి కేటీఆర్ తన ట్వీట్‌లో తెలిపారు. ఆవిష్కరణలు, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, స్కిల్ డెవలప్మెంట్ అంశాలపై జర్మనీ కౌన్సుల్ జనరల్‌తో మంత్రి కేటీఆర్ ముచ్చటించారు. తెలంగాణలో జర్మనీ కంపెనీలకు అద్భుతమైన అవకాశాలు ఉన్నట్లు కౌన్సుల్ జనరల్ మైఖేల్ తెలిపారు. చెన్నై కౌన్సులేట్ తన ట్విట్టర్‌లో ఈ విషయాన్ని వెల్లడించింది. దేశంలో అత్యంత నైపుణ్యం కలిగి ఉన్న కార్మికుల్లో తెలంగాణ అయిదో రాష్ట్రంగా నిలుస్తుందని కౌన్సుల్ జనరల్ కీర్తించారు. లైఫ్ సైన్సెస్‌తో పాటు వ్యాక్సిన్ ఉత్పత్తిలో తెలంగాణ రాష్ట్రం ప్రత్యేకత సంతరించుకున్నట్లు జర్మనీ కౌన్సులేట్ పేర్కొన్నది. మంత్రి కేటీఆర్‌తో జరిగిన చర్చలు ఫలప్రదం అయినట్లు జర్మనీ కౌన్సుల్ జనరల్ తన ట్వీట్‌లో వెల్లడించారు.

# కృష్ణకు సిఎం జగన్ ఘన నివాళి



(మొదటి పేజీ తరువాయి) కృష్ణ ఎన్నో సాహసాలకు, ప్రయోగాలకు మారు పేరని చెప్పారు. టాలీవుడ్ కు ఎంతో సేవ చేశారని గుర్తు చేశారు. మొదటి కౌబాయ్ సినిమా, మొదటి సినిమా స్కోప్ సినిమా, మొదటి 70 ఎం.ఎం సినిమా,మొదటి డి.టి.ఎస్ సౌండ్ సిస్టమ్ మూవీ ఇలా చాలా టెక్నికల్ అంశాలను తెలుగు సినిమా పరిచయం చేశారని కొనియాడారు. నటుడిగానే నిర్మాతగా రాణించారని... పద్మాలయా స్టూడియోను స్థాపించారన్నారు. .సాంఘిక, జానపద, చారిత్రాత్మక చిత్రాల్లో నటించారని చెప్పారు. తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో కృష్ణ చెరగని స్థానం దక్కించుకున్నారన్నారు.

## జగిత్యాల పండ్ల మార్కెట్‌ను అందుబాటులోకి తేవాలి

### మంత్రి నిరంజన్‌ను కోరిన ఎమ్మెల్యే సంజయ్



**జగిత్యాల, నవంబరు 16 (అక్షర వెలుగు):** జగిత్యాలలోని చల్‌గల్ పండ్ల మార్కెట్‌ను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్.. అన్నారు. ఈ మేరకు వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డిని కలిసి కోరారు. నియోజకవర్గంలోని పలు సమస్యలపై విన్నవించేందుకు బుధవారం ఎమ్మెల్యే సంజయ్‌కుమార్.. వ్యవసాయ శాఖ కార్యాలయానికి వెళ్లి మంత్రి నిరంజన్‌రెడ్డిని కలిశారు. ఇటీవల లక్ష చదరపు అడుగుల్లో నిర్మించిన మామిడి, వ్యవసాయ మార్కెట్‌లో సీసీ రోడ్లు, కరెంటు, ఇతర మౌలిక సదుపాయాలకు నిధులు మంజూరు చేయాలని మంత్రి నిరంజన్‌రెడ్డిని ఎమ్మెల్యే కోరారు. ముఖ్యమంత్రి వాలంటరీగా 10 ఎకరాల భూమి కేటాయించారని, అయినా ఇంకా కొన్ని సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరించాలనీ విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా సీడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. కాగా, తన వినతిపై మంత్రి సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ చెప్పారు.

## భారతీయులకు బ్రిటన్ ప్రభుత్వం శుభవార్త

కొత్తగా వీసాలు ఇచ్చేందుకు సుముఖత

ప్రధాని మోడీతో రిషిసునాక్ భేటీ తరవాత ప్రకటన



(మొదటి పేజీ తరువాయి) లండన్,నవంబర్16(ఆర్ఎన్ఎ): బ్రిటన్ రావాలనుకునే భారతీయులకు బ్రిటన్ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. భారత్‌లోని యువ నిపుణులకు ప్రతి ఏడాది 3,000 వీసాలు ఇచ్చేందుకు రిషి సునక్ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఇండోనేసియాలోని బాలి వేదికగా ప్రతిష్ఠాత్మక జీ20 శిఖరాగ్ర సదస్సులో బ్రిటన్ ప్రధాని రిషి సునక్, భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ కలుసుకున్న కాసేపటికే ఈ ప్రకటన రావడం విశేషం. గతేడాది అంగీకరించిన యూకే,ఇండియా మైగ్రేషన్ అండ్ మొబిలిటీ భాగస్వామ్యంలో భాగంగా, ఈ పథకం నుంచి ఇలాంటి లబ్ధి పొందిన మొదటి దేశం భారతదేశం అని బ్రిటన్ ప్రభుత్వం తెలిపింది. యంగ్ ప్రొఫెషనల్స్ స్కీమ్ కింద 18 నుంచి 30 సంవత్సరాల వయస్సు గల విద్యావంతులైన భారతీయ పౌరులు యూకేకి వచ్చి రెండేళ్ల పాటు ఉండటానికి 3 వేల వీసాలను అందిస్తున్నట్లుగా యూకే ప్రధానమంత్రి కార్యాలయం ట్వీట్ చేసింది. ఇండో, పసిఫిక్ ప్రాంతంలోని దాదాపు అన్ని దేశాల కంటే యూకే భారత్‌తో ఎక్కువ సంబంధాలు కలిగి ఉందని పేర్కొంది. యూకేలోని అంతర్జాతీయ విద్యార్థులలో దాదాపు నాలుగింట ఒక వంతు మంది భారత్ కు చెందినవారే ఉన్నారు. భారత సంతతికి చెందిన రిషి సునక్ ఇటీవలే బ్రిటిన్ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన సంగతి తెలిసిందే. రిషి సునక్ ప్రధాని అయ్యాక ప్రధాని మోడీని కలవడం ఇదే మొదటిసారి.

